క్లుప్తంగా

హరికిషోర్‌కు మదర్ థెరిస్సా సేవారత్న అవార్డు



మదర్ థెరిస్సా సేవారత్న అవార్డు అందుకుంటున్న హరికిషోర్

వైరా: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని వైరాకు చెందిన గండు హరికిషోర్‌కు మదర్ థెరిస్సా సేవారత్న అవార్డు దక్కింది. ఈ అవార్డును బుధవారం కాకినాడలో కూడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ, దీప్తి చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. జ్యోతిష్య శాస్త్రంలో అందించిన సేవలకు గానూ ఈ అవార్డు దక్కినట్లు ఆయన వివరించారు.

ఘనంగా శిలువమార్గం ప్రదర్శన



మల్లవరంలో శిలువమార్గంలో పాల్గొన్న భక్తులు

తల్లాడ: మండలంలోని మల్లవరం గ్రామంలో బుధవారం శిలువమార్గం ప్రదర్శన జరిగింది. పరిశుద్ధ బాల మరియమ్మ చర్చిలో ఫాదర్ సురేష్, ఫాదర్ క్రీస్తు బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలతో శిలువమార్గం ప్రదర్శన కొనసాగింది. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని, ఇతరులకు సాయం చేయాలని ఫాదర్ సురేష్ అన్నారు. అనంతరం చర్చిలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి



మాట్లాడుతున్న ఆత్మా మాజీ చైర్మన్ రామకృష్ణ

పెనుబల్లి: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని ఆత్మా కమిటీ మాజీ చైర్మన్ నున్నా రామకృష్ణ అన్నారు. మండలంలోని ఏరుగట్లలో బుధవారం హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని నిత్యావసర ధరలను పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. కార్యక్రమంలో లంకపల్లి ఉప సర్పంచ్ మామిళ్ల సత్యనారాయణ, సత్తుపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గాదె చెన్నారావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మానుకోట ప్రసాద్, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శివకుమార్, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బొర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డుకు శంకుస్థాపన



సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న సుధాకర్‌రెడ్డి

ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో రూ.4 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డుకు బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క మంజూరు చేసిన నిధులతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రతాపరెడ్డి, శ్రీనివాసరావు, నర్సింహారావు, నాగేశ్వరరావు, బాబురావు, కృష్ణారావు తదితరులు ఉన్నారు.

'పది' విద్యార్థులకు వీడ్కోలు



మాట్లాడుతున్న రంజిత్‌కుమార్

వైరా: విద్యార్థులు తమ ఉన్నత భవిష్యత్తుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని మధు విద్యాలయం కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్ కుమార్ తెలిపారు. మండలంలోని మధు విద్యాలయంలో పది విద్యార్థులకు బుధవారం వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ప్రతీ విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో చైతన్య విద్యాసంస్థల చైర్మన్ వీరభద్రరావు, కోశాధికారి నర్మదా, రమణ చారీ, రాంబాబు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు



వైరా: ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



చింతకాని: చెన్నకేశవస్వామి ఆలయంలో..



సత్తుపల్లిటౌన్: ఉగాది పచ్చడితో చిన్నారులు



ముదిగొండలో..



తల్లాడ: మల్లవరం ఆంజనేయస్వామి ఆలయంలో..



మధిర స్విమ్మర్ల అసోసియేషన్ ఆధ్వర్యాన పంచాంగ శ్రవణం చేస్తున్న అర్చకుడు

మధిర: మధిర స్విమ్మర్స్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. కట్టమైసమ్మ దగ్గర పూజలు నిర్వహించి పంచాంగ శ్రవణం చేశారు. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయం నందు వ్యాపారస్తులు నూతన దస్త్ర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు చల్లా సత్యనారాయణ, జింకల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మైనిడి పూర్ణచందర్‌రావు, గౌరవ సలహాదారులు బనిగండ్లపాటి మూర్తి, ఊట్కూరు భాస్కరరావు, మాచర్ల శ్రీనివాసరావు, ఆదూరి అబ్రహం, ప్రచార కార్యదర్శి చుక్క రాంబాబు, వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయ అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్‌రావు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

వైరా: వైరాలో ఉగాది వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వైరాలోని రామాలయం, శివాలయం, సాయి బాబా మందిరాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించడమే కాకుండా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలుపుకున్నారు.

చింతకాని: మండలంలోని భక్తులు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకోని ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఉగాది పర్వదిన విశిష్టతను వివరించారు.

సత్తుపల్లిటౌన్: ఉగాది పర్వదినాన్ని సత్తుపల్లిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్లు, ఆలయాలను మామిడితోరణాలతో అలంకరించారు. ప్రతి ఇంటా ఉగాది పచ్చడిని తయారుచేసి ప్రసాదంగా పంపిణీ చేశారు.

బోనకల్: మండలంలోని ముష్టికుంట్ల, చిరునోముల గ్రామాల్లో ఉగాది పర్వదినాన్ని పురష్కరించుకొని ముత్యాలమ్మతల్లి ప్రభలతో బోనాలు సమర్పించారు. చొప్పకట్లపాలెంలో స్వయంబుగా వెలసిన శ్రీ లక్ష్మీసరోజిని అమ్మవారి దేవస్థానంలో కొలువుదీరిన గంగమ్మతల్లి, సుబ్రహ్మణ్యస్వామి వార్షికోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. హోమం వద్దప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలలో వేదపండితులు పంచాగశ్రవణం నిర్వహించి ఉగాది పచ్చడిని బక్తులకు అందజేశారు.

ముదిగొండ: ముదిగొండ మండలంలోని ప్రతి గ్రామానా పండుగ వాతావరణం నూతన పరవళ్లతో పాలుపంచుకున్నారు. రైతులు తమ గోవులను శుభ్రపరుచుకుని పూజలు చేశారు. మహిళలు వివిధ దేవాలయాల్లో పూజలు నిర్వహించారు.

తల్లాడ: మండలంలోని తల్లాడ హనుమత్ పద్మావతి సమేత వేంకటేశ్వర ఆలయం, రామలింగేశ్వర ఆలయం, కృష్ణ మందిరం, మల్లవరం ఆంజనేయ స్వామి ఆలయం, కుర్నవల్లి వేంకటా చలపతి, అయ్యప్ప దేవాలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. అర్చకులు పంచాగం శ్రవణం చదివి విన్పించారు.

పెనుబల్లి : మండల వ్యాప్తంగా ప్రజలు ఉగాది సంవత్సరాదిని పురస్కరించుకొని ఆలయాలలో పంచాంగ శ్రావణం నిర్వహించి, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కల్లూరు: కల్లూరులోని శ్రీసంతాన వేణుగోపాలస్వామి దేవాలయంలో ఉగాది పండుగను పురస్కరించుకుని ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ మేనేజర్ ఎస్‌వీడీ ప్రసాద్, ఆలయ కమిటీ చైర్మన్ గుర్రం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు రాంబాబు, ఆజ్మీరా జమలయ్య, బసవయ్య, అలివేలు, దుర్గ పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు, జమలాపురం, ఎర్రుపాలెం తదితర గ్రామాల్లోని సమీప ఆలయాల్లో భక్తులు ఉగాది సందర్భంగా పూజలు జరుపుకున్నారు. ఆలయాల్లోని అర్చకులు శ్రీశోభకృత్ నామ సంవత్సరంలో కొత్త పంచాంగాన్ని భక్తులకు చదివి వినిపించారు. ఇంటింటా వేపపువ్వ ప్రసాదాన్ని నైవేద్యంగా తీసుకున్నారు.

కారేపల్లి: ఉగాది సందర్భంగా కారేపల్లి మండలంలోని సాయిబాబా మందిరం, వేంకటేశ్వరస్వామి(సంతగుడి) దేవస్థానం, పెద్దమ్మతల్లి ఆలయంలతోపాటు పలు దేవాలయాల్లో అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కారేపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఉమాశంకర్, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, బీసీసెల్ మండల అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు పంచాంగ శ్రవణ కార్యక్రమాన్ని నిర్వహించారు.



సత్తుపల్లి శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో..



బోనకల్: హోమం నిర్వహిస్తున అర్చకులు



ఎర్రుపాలెం: బనిగండ్లపాడులో పంచాగ శ్రవణం చేస్తున్న అర్చకుడు నర్సింహమూర్తి



కల్లూరు: వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు



కారేపల్లి: బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..

బాబా ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



బాబాకు పూజలు చేస్తున్న వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్

ఏన్కూరు: ఉగాది పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని సాయిమందిరంలో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైరా నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతోఉండాలని పూజలు చేశారు. కార్యక్రమంలో సురేష్‌నాయక్, ధర్మారావు, భూక్యలాలు, నరేష్, శివనాయక్, కాంతి, మల్లేష్, కృష్ణప్రియ పాల్గొన్నారు.

ఊరంతా జాతర



మల్లన్నపాలెంలో ప్రభలను ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ నాగభూషణం

ముదిగొండ: మండలంలోని మల్లన్నపాలెంలో బుధవారం ప్రతి ఇంటి నుంచి ఎడ్ల బండ్ల ప్రభలతో ఊరేగింపుగా సమీపంలోని పమ్మిలో వేంచేసి ఉన్న లద్ది ముత్యాలమ్మ దేవాలయానికి చేరుకున్నారు. ప్రతి ఏటా ఉగాదిని పురస్కరించుకోని ఇలా చేయడం వారి ఆచార సాంప్రదాయం. అక్కడి ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారికి తమ మొక్కులను సమర్పించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఖమ్మం డీసీసీబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఫాం డ్రీఫాం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్, డైరెక్టర్ శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ విజేత, రామకృష్ణ, లింగయ్య, వీరబాబు పాల్గొన్నారు.

పేరువంచలో స్వీట్లు పంపిణీ



స్వీట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్ వెంకటరెడ్డి

కల్లూరు రూరల్: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం కల్లూరు మండలం పేరువంచ గ్రామంలో సర్పంచ్ అంకిరెడ్డి వెంకటరెడ్డి గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. గ్రామ కాలనీలో ఉన్న గృహాలకు ఇంటింటికీ వెళ్లి స్వీటు బాక్సుతో పాటు, క్యాలెండర్‌ను అందజేసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

పంటలకు పరిహారం చెల్లించాలి



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ప్రజాపంథా నాయకులు

సత్తుపల్లిరూరల్: వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ నాయకులు శ్రీనివాస్, శరత్, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐపీకేఎంఎస్) డివిజన్ అధ్యక్షుడు నాగిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి పంచాయతీలోని సత్యంపేట గ్రామంలో గంప కామేష్ ఏడు ఎకరాల్లో మొక్కజొన్న వేశాడు. ఈ వర్షాలతో నేలపాలైన పంటను వారు పరిశీలించి మాట్లాడారు. అప్పుల తెచ్చి వేసిన పంటలు చేతికొచ్చే సమయానికి గాలులతో కూడిన వర్షాలతో దెబ్బతినడంతో వారు తీవ్రంగా నష్టపోయి ఆందోళనకు గురౌతున్నారని తెలిపారు. వారు ఎటువంటి అగాయిత్యాలు చేసుకోకముందే అధికారులు పంట సర్వే నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు ఆదం భాస్కర్‌రావు, బాబురావు, కామేష్, రామారావు, సర్దార్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

చింతకాని: మండలంలోని జగన్నాథపురం, బొప్పారం గ్రామాలకు చెందిన లబ్ధిదారులు ఎరకల స్వాతి, బోయిన నాగేశ్వరరావులకు బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న స్వాతి, నాగేశ్వరరావు లకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎల్పీ నేత, మధిర శాసనసభ్యుడు మల్లు భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరైన రూ.31 వేల సీఎం సహాయ నిధి చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బందెల నాగార్జున్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అరువూరి వెంకటేశ్వర్లు, మెట్టెల కృష్ణ, తాళ్లూరి రమేష్, తోటకూరి నర్సింహారావు, మండెపూడి కిషన్‌రావు, గమ్మిడి ప్రసాద్, సట్టు వెంకన్న, పొదిల నాగేశ్వరరావు, అలవాల వెంకటేశ్వర్లు, శ్రీదేవి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందిస్తున్న వెంకటేశ్వర్లు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



బాధిత కుటుంబానికి ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ అందజేస్తున్న మిత్రులు

ముదిగొండ: మండలంలోని బాణాపురం గ్రామానికి చెందిన తమ్మారపు వేణు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా బాణాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2005–06 సంవత్సరంలో విద్యనభ్యసించిన మిత్రులు తమ మిత్రునికి ఆర్థిక చేయూతనందించారు. బుధవారం బాధిత కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సాయాన్ని బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌లను వేణు భార్య శ్రావణికి అందించారు. తమ మిత్రుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో చలించిన తోటి మిత్రులు అండగా ఉంటామని, ఆర్థికంగా బరోస కల్పించారు.

మౌనిక కుటుంబానికి నామా ట్రస్ట్..

ఎర్రుపాలెం: మండలంలోని పెద్దగోపవరం గ్రామానికి చెందిన కోట సుధాకర్ భార్య మౌనిక ఇటీవల డెలివరీ సమయంలో మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న ఎంపీ నామా నాగేశ్వరరావు స్పందించి తల్లిని కోల్పోయిన చిన్నారి అనుశ్రీకి నామా ముత్తయ్య ట్రస్టు నుంచి రూ.10 వేల నగదును వితరణ చేయగా బుధవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షులు సాంబశివరావు, నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ హరీష్, సొసైటీ చైర్మన్ శ్రీనివాసరావులు బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసరెడ్డి, కిషోర్, చంద్రశేఖర్‌రెడ్డి, భాస్కర్ తదితరులు ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాగేశ్వరరావు

మధిర: మధిరలోని ఆర్‌వీ కాంప్లెక్స్ వద్ద బీజేపీ మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బీజేపీ మధర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ జానిమియా, బీజేపీ జిల్లా కార్యదర్శి సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు రమేష్, మర్సకట్ల స్వర్ణకర్, కుక్కల రాము, షేక్ జానిమియా, మేడిద రమేష్, యాకోబు పాల్గొన్నారు.

వీఆర్‌ఏ ఎక్కిరాలకు సంభాని నివాళి

కల్లూరు రూరల్: మండలంలోని బత్తులపల్లిలో ఇటీవల మృతి చెందిన వీఆర్‌ఏ ఎక్కిరాల వెంకటేశ్వర్లుకు బుధవారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు సంభాని చంద్రశేఖర్ నివాళి అర్పించారు. వీఆర్‌ఏ చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. కొండూరి కిరణ్, మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, హుస్సేన్ నాయక్, మాధవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అప్పారావు, లక్ష్మయ్య, మంజు పాల్గొన్నారు.

ఘనంగా వేద పారాయణ, యాగశాల క్రతువు

తల్లాడ: మండలంలోని మిట్టపల్లి గ్రామంలో బుధవారం పార్వతి సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో వేద పారాయణ, యాగశాల క్రతువు ఘనంగా జరిగింది. 23న శిలా ధ్వజస్తంభ ప్రతిష్టామహోత్సవం, యంత్ర స్థాపన, పరమేశ్వరి, ముత్యాలమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా అర్చకుడు సతీష్ శర్మ ఆధ్వర్యంలో యాగశాలలో క్రతువు, వేద పారాయణం జరిగింది. చండీ సప్తశతి పారాయణ, లక్ష్మీ గణపతి, రుద్ర నవగ్రహ పూజలు జరిగాయి.



మిట్టపల్లిలో వేద పారాయణ, యాగశాల క్రతువు నిర్వహిస్తున్న దృశ్యం

సమాజాన్ని సంస్కరించేదే కవిత్వం



కవి సమ్మేళనంలో మాట్లాడుతున్న జ్ఞానసాగర్


సత్తుపల్లిటౌన్: సమాజాన్ని సంస్కరించేదే కవిత్వం అని కొత్తూరు ప్రభాకర్, దారా కృష్ణారావులు అన్నారు. శోభకృత్ నామ ఉగాది పర్వదిన సందర్భంగా కళాభారతిలో బుధవారం జరిగిన కవి సమ్మేళనం ఆహుతులను అలరించింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాల్గొన్న కవులందరూ ప్రస్తుత సామాజిక పరిస్థితులకు అద్దం పట్టే కవితలను గానం చేశారు. జ్ఞానసాగర్ పర్యవేక్షణలో జరిగిన కవి సమ్మేళనంలో శోభకృత్ సంవత్సరం సకల శుభములు కలిగించాలని కొందరు కవులు ఆకాంక్షించారు. మరికొందరు వర్తమాన సామాజిక అసమానతలు, స్త్రీలపై జరుగుతున్న అకృత్యాలు, పిల్లలపై జరుగుతున్న లైంగిక, శునకాల దాడులను కళ్లకు కట్టారు. వర్తమాన రాజకీయాలను సున్నితమైన స్పృశిస్తూ కవితలు పఠించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. వర్తమాన పరిస్థితులకు అద్దం పట్టే కవితలను రచయితలు రాయడం అభినందనీయమన్నారు. అనంతరం కవులను సన్మానించారు. ఇటీవల తెలుగుబుక్ ఆఫ్ నేషనల్ అవార్డు గ్రహీతలు రమణమూర్తి, మల్లికార్జున్‌రావులతో పాటు కవులు మాదిరాజు మాలతి, నాగిరెడ్డి, సరోజిని, చిమ్మపూడి కల్యాణశర్మ, లింగారెడ్డి, పిల్లి మల్లికార్జున్‌రావు, రమణారావు, గీతాకుమారిలను సత్కరించారు. కార్యక్రమంలో కొత్తూరు సత్యనారాయణ, గుప్తా, జ్ఞానసాగర్, పద్మారావు, డి.కృష్ణయ్య, సుస్మిత, రామోహన్‌రావు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

పడితే ప్రమాదమే..

ముదిగొండ పారిశ్రామిక ప్రాంతంలో 20 ఏళ్ల క్రితం నాటిన మొక్క ఇప్పుడు పెద్ద వృక్షంగా మారి ఎండిపోయి ప్రమాదకరంగా మారింది. ఇది ఖమ్మం - కోదాడ ప్రధాన రహదారి పక్కనే ఉండటంతో అటుగా వెళ్లే ప్రయాణికులు, ప్రజలపై ఎప్పుడు కూలుతుందోనని భయ బ్రాంతులకు గురౌతున్నారు. ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగకముందే సంభందిత అధికారులు చెట్టును తొలగించి కాపాడాలని వారు కోరుతున్నారు.

- ముదిగొండ



ప్రశ్నించాల్సిన అధికారి : రాజేష్, ఆర్‌అండ్‌బీ ఏఈ, ముదిగొండ
సెల్ నంబర్ : 9912340678